సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం । 25 । జనవరి । 2024



సోమశిలలో 27.665 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో బుధవారం సాయంత్రానికి 27.655 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పెన్నార్ డెల్టాకు 1,850 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.64,440
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.5,783
మూడు శాతం జీఎస్టీతో	రూ.5,956
నవర (8 గ్రాములు)	రూ.47,648

వాతావరణం

గరిష్టం/కనిష్టం 31.8 /23.1

బుధవారం గాలిలో తేమ 68 శాతం ఉంది. ఉష్ణోగ్రతలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. గురువారం ఎలాంటి మార్పులు ఉండబోవని వాతావరణశాఖ తెలిపింది.

న్యూస్‌రీల్

నేడు వీఎస్‌యూలో అవగాహన సదస్సు

వెంకటాచలం: విద్యార్థులకు 'డెవలప్‌మెంట్ డైలాగ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ – ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్' అనే అంశంపై వెంకటాచలం మండలం కాకుటూరు వద్దనున్న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సదస్సు కోఆర్డినేటర్ డాక్టర్ సుజా ఎస్ నాయర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా వీఎస్‌యూ వైస్ చాన్సలర్ జీఎం సుందరవల్లి హాజరవుతారని తెలిపారు.

తహసీల్దార్ సస్పెన్షన్

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలోని వరికుంటపాడు మండల తహసీల్దార్ ఎస్.మల్లికార్జునరావును సస్పెండ్ చేస్తూ బుధవారం జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో అలసత్వం, పరిపాలనకు అసౌకర్యం కల్పిస్తున్నారని క్రమశిక్షణ చర్యలు చేపట్టినట్లు జేసీ వివరించారు. వరికుంటపాడు ఇన్‌చార్జి తహసీల్దార్‌గా కొండాపురం తహసీల్దార్ శ్రీనివాసరావును నియమించారు.

నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

- గాంధీబొమ్మ సెంటర్ నుంచి ర్యాలీ

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలో గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ బుధవారం అధికారులకు తెలిపారు. ఉదయం 10 గంటలకు నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహిస్తామని, అనంతరం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అలాగే ప్రతి పోలింగ్ స్టేషన్ స్థాయిలో, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, ప్రజలు పాల్గొనాలని కోరారు.

ప్రభుత్వ ఐటీఐకి రూ.2.44 కోట్లు విడుదల

నెల్లూరు(టౌన్): స్కిల్ ఇండియాలో భాగంగా యువతలో నైపుణ్యాలను పెంపొందించి పరిశ్రమలకు కావాల్సిన యువశక్తిని తయారు చేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురంలో ఉన్న ప్రభుత్వ బాలుర ఐటీఐ కళాశాలకు రూ.2.44 కోట్లు విడుదల చేసినట్లు బుధవారం ఆ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ నిధులతో విద్యార్థులకు కావాల్సిన విద్య, మౌలిక వసతులను సమకూరుస్తామని తెలిపారు. ఇప్పటికే రూ.85 లక్షలతో అధునాతన పరికరాలు వచ్చాయని, ఇతర పరికరాలు, యంత్రాలు, శిక్షణకు ఉపయోగిస్తున్న ముడి సరుకును సమకూర్చామని తెలిపారు. దీనికి తోడు ప్రస్తుతం ఉన్న 24 కంప్యూటర్స్‌కు అదనంగా కాంక్రీట్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దాతృత్వంతో అందించిన 10 కంప్యూటర్లతో విద్యార్థులకు కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడున్న పాత భవనాలను తొలగించి నూతన భవనాల నిర్మాణానికి, నూతన తరగతి గదులు నిర్మించేందుకు రూ.2.04 కోట్లు అందించనుందని తెలిపారు. ఇప్పటికే నూతన టెక్నాలజీతో కూడి పరికరాలు కళాశాలకు వచ్చాయని, త్వరలో మరి కొన్ని పరికరాలు రానున్నాయని తెలిపారు.

ఎస్సైల బదిలీ

నెల్లూరు(క్రైమ్): ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో స్థానికత/పరిపాలన పరమైన చర్యల్లో భాగంగా గుంటూరు రేంజ్ పరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో పనిచేస్తున్న 62 మంది ఎస్సైలను వివిధ జిల్లాలకు బదిలీ చేస్తూ ఐజీ జీ.పాలరాజు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల నుంచి 13 మంది నెల్లూరు జిల్లాకు బదిలీపై వస్తుండగా, జిల్లా నుంచి 13 మంది బదిలీపై వెళుతున్నారు. బదిలీ అయిన ఎస్సైలు ఆయా జిల్లాల ఎస్పీల వద్ద రిపోర్టు చేసుకోవాలని ఐజీ ఆదేశించారు.

జిల్లాకు..

గుంటూరు జిల్లా నుంచి టి.భవాని, జి.ఏడుకొండలు, ఎస్.నరహరి, ఎం.శివనాంచారయ్య, పల్నాడు జిల్లా నుంచి షేక్ రహంతుల్లా, డి.కిశోర్‌బాబు, వి.సుబ్బారావు, ఎం.రాజా, బాపట్ల జిల్లా నుంచి కె.అహ్మద్ జాని, జి.కిరణ్‌బాబు, డి.రామకృష్ణ, సీహెచ్ చంద్రావతి, జి.అరుణజ్యోతిలను నెల్లూరు జిల్లాకు బదిలీ చేశారు.


జిల్లా నుంచి..

నెల్లూరు జిల్లా నుంచి కె.వేణుగోపాల్, జి.అంకమ్మ, సీహెచ్ వాసు, కె.లేఖాప్రియాంక, ఎం.రాజకుమార్, ఆర్.స్వామి శ్రీనివాస్, షేక్ కరిముల్లాలు గుంటూరు జిల్లాకు, ఎం.వెంకటరావు, కె.సుమన్, ఎ.శశికుమార్, ఎం.ఆంజనేయులు, ఎస్.సుమన్‌లు పల్నాడు జిల్లాకు, షేక్ సుభాని బాపట్ల జిల్లాకు బదిలీ అయ్యారు.

టీడీపీలో టికెట్ల ఆట

- ఉదయగిరి టికెట్ నాదేనంటున్న 'బొల్లినేని'
- నాకే కన్ఫర్మేషన్ అని చెబుతున్న ఎన్ఆర్ఐ 'కాకర్ల'
- సీటు తమకే అంటున్న చంద్రశేఖర్‌రెడ్డి, బీసీ నేత చెంచలబాబు
- ఎవరికి వారు జోరుగా ప్రచారాలు
- అయోమయంలో కేడర్

టీడీపీలో టికెట్ల ఆట మొదలైంది. నేతలు ఆయా నియోజకవర్గాల్లో తామే అభ్యర్థులమంటూ జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. ఎవరికి వారు ఆ పార్టీ అధినేత చంద్రబాబు తనకే టికెట్ ఇస్తారని, తనని కాదని మరొకరికి ఇవ్వరని చెబుతుండడం గమనార్హం. నేతల సంగతి అటుంచితే కేడర్ మాత్రం టికెట్ ఎవరికిస్తారో అర్థం కాక అయోమయ స్థితిలో ఉన్నారు. ఏ నాయకుడి వద్దకు వెళితే మిగిలిన వారు ఏమనుకుంటారోనని అందరికీ దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది



సాక్షి ప్రతినిధి, నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో రానున్న నేపథ్యంలో టీడీపీ ఇంకా తమ అభ్యర్థులపై ఎటూ తేల్చుకోలేకపోతోంది. అయితే టికెట్లు ఆశిస్తున్న వారు మాత్రం ఆయా నియోజకవర్గాల్లో తమకే టికెట్ వస్తుందంటూ జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో గెలుపు ధీమా లేకపోయినప్పటికీ టీడీపీ అధిష్టానం మాత్రం ఈ దఫా దండిగా పార్టీ ఫండ్‌తోపాటు ఎన్నికల్లో భారీగా ఖర్చు చేసే వారికే టికెట్ ఇస్తామంటోందని సమాచారం. పైకం తూకంతోనే టికెట్ల కేటాయింపులు ఉంటాయన్న సంకేతంతో ఉదయగిరి టీడీపీలో అలజడి రేగుతోంది. మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు ఢిల్లీ స్థాయిలో పలుకుబడి ఉపయోగించి టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేశ్‌కు సాయపడుతున్న తనకే టికెట్ ఖాయం అంటూ ధీమాగా చెబుతున్నట్లు తెలుస్తోంది. కాగా నాలుగైదు రోజులుగా ఉదయగిరి టికెట్ ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్‌కే ఓకే అయిందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. తాను ఇప్పటికే లోకేశ్‌కు డబ్బు సంచులు అందించానని, టికెట్ తనకే అంటూ ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్ బాహాటంగానే చెబుతున్నట్లు తెలుస్తోంది. టీడీపీ అధిష్టానం డబ్బుకే ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో ఇందులో నిజం ఉంటుందని పార్టీ కేడర్ కూడా బలంగా విశ్వసిస్తోంది. మరి ఆ ఇద్దరి పరిస్థితి అలా ఉంటే వైఎస్సార్‌సీపీ బహిష్కృత ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తనకే టికెట్ అని చెబుతుండగా, బీసీ సామాజికవర్గం నుంచి ఈ దఫా తనకే టికెట్ వస్తుందంటూ బీసీ నేత చెంచలబాబు కూడా ప్రచారం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

డబ్బుకే ప్రాధాన్యమా..

రానున్న ఎన్నికల్లో టీడీపీ అధిష్టానం డబ్బుకే ప్రాధాన్యం ఇస్తున్న క్రమంలో ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్‌కే అవకాశం ఉంటుందని ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. కాకర్లకు లోకేశ్‌తో సన్నిహిత సంబంధాలతోపాటు ఆశీస్సులు కూడా ఉన్నట్లు సమాచారం. కాకర్ల విదేశాల్లో తనకున్న పరిచయాలతో పార్టీ ఫండ్ కోసం భారీగా వసూలు చేసి ఇచ్చాడనే ప్రచారం ఉంది. ఇప్పటికే లోకేశ్ వద్ద హామీ కూడా పొందినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. లోకేశ్ హామీతోనే సేవా కార్యక్రమాల పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నానంటూ కాకర్ల బహిరంగంగానే చెబుతున్నారు. తాజాగా సోషల్ మీడియాలో కూడా అధిష్టానం తనకే టికెట్ ఓకే చేసిందంటూ ప్రచారం ప్రారంభించడంతోపాటు చినబాబు లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా వింజమూరు ప్రాంతంలో భారీగా కార్యకర్తలను పోగేసి విందు ఇచ్చారని తెలుస్తోంది. టికెట్ నాదేనంటూ సందేశమిచ్చి తనకు సాయం చేయాలని కోరడంతో ఇప్పుడు ఉదయగిరి టీడీపీలో టికెట్ల లొల్లి కాక పుట్టిస్తోంది.

కాకర్లది కాకమ్మ కబుర్లేనా..

టీడీపీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు మాత్రం సీటు తనదేనంటూ స్పష్టంగా చెబుతున్నారు. చంద్రబాబు కేసుల విషయంలో తాను ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేసి సాయం చేశానని చెబుతుండడం గమనార్హం. లోకేశ్‌ను తన పలుకుబడితోనే బీజేపీ పెద్దల వద్దకు తీసుకెళ్లానని, తన సత్తా ఏంటో చినబాబుకు తెలుసునని చెబుతున్నట్లు తెలుస్తోంది. డబ్బుల మూటలతో వస్తే కాకర్లకు సీటు ఇస్తారా అంటూ బొల్లినేని బహిరంగంగానే చెబుతున్నారు. కాకర్లదంతా కాకమ్మ కబుర్లేనంటూ బహిరంగ సమావేశంలోనే చెప్పడం గమనార్హం. గతంలో లోకేశ్ యువగళం పాదయాత్రలో కూడా ఉదయగిరి దరిదాపుల్లో కూడా కాకర్లను రానివ్వకుండా చేశానని చెబుతున్నట్లు తెలుస్తోంది. తనను కాదని కాకర్లకు సీటు ఇచ్చే ధైర్యం కూడా చంద్రబాబు చేయలేరని బొల్లినేని చెబుతున్నట్లు సమాచారం.

అయోమయంలో పార్టీ శ్రేణులు

ఉదయగిరి టీడీపీలో నాలుగు స్తంభాలాట ప్రారంభమైంది. దీంతో ఆ నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణులు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఓవైపు బొల్లినేని, కాకర్ల ఉదయగిరి టికెట్ తమదేనంటూ ప్రచారం చేసుకొంటుండగా, మరోవైపు వైఎస్సార్‌సీపీ బహిష్కృత ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తనకు హామీ ఇవ్వడంతోనే పార్టీలోకి వచ్చానని చెబుతున్నారు. చివరకు తనకే టికెట్ ఇస్తారని, ప్రత్యర్థిగా తన సోదరుడే ఉంటారని, అందుకోసమైనా టికెట్ తనకే కేటాయిస్తారంటూ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి బలంగా ప్రచారం చేసుకుంటున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన పి.చెంచలబాబుయాదవ్ ఈ ప్రాంతంలో బీసీ ఓటర్లు అత్యధికంగా ఉన్నారని, బీసీ కేటగిరీలో తనకే టికెట్ వస్తుందని ప్రచారం చేసుకుంటుండడం గమనార్హం. టీడీపీ కేడర్ ఆ నలుగురు నేతల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై మల్లగుల్లాలు పడుతున్నారు. అయోమయంలో ఉన్న కేడర్ ప్రస్తుతం ఎవరి వద్దకు వెళితే ఎవరు ఏమనుకుంటారోనని నేతలకు దూర దూరంగా ఉంటున్నారని తెలుస్తోంది.

'ఆసరా' మాకు కొండంత అండ

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా పొదుపు మహిళలకు రుణమాఫీ నగదును వారి ఖాతాల్లో జమ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని పలు మండలాల్లో ఆసరా వారోత్సవాలు బుధవారం విజయవంతంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న పొదుపు మహిళలు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా సీఎం జగనన్న తమకు అండగా నిలుస్తున్నారంటూ కృతజ్ఞతలు తెలిపారు. మహిళల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాలని వారు ఆకాంక్షించారు. – సాక్షి నెట్‌వర్క్



జలదంకి ఉన్నత పాఠశాలలో జరిగిన వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో పాల్గొన్న పొదుపు మహిళలు

మాట నిలబెట్టుకున్న సీఎం



పొదుపు మహిళల రుణాలు మొత్తం మాఫీ చేస్తానంటే నమ్మబుద్ధి కాలేదు. కానీ ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో మా పొదుపు గ్రూపు రుణానికి సంబంధించిన నగదు పూర్తిగా చెల్లించారు. ఒక్కొక్క సభ్యురాలికి రూ.65,200 రుణమాఫీ డబ్బులు మా బ్యాంకు ఖాతాల్లో పడ్డాయి. మహిళలకు అండగా నిలుస్తున్న సీఎం జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం.

– నారాయణమ్మ, కనకదుర్గ గ్రూపు, కావలి

మా జీవితాల్లో వెలుగులు నిండాయి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా పథకంతో మా జీవితాల్లో వెలుగులు నిండాయి. 4వ విడతల్లోనూ ఆసరా డబ్బులు నా బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయి. పొదుపు రుణం, వైఎస్సార్ ఆసరా నగదుతో పట్టల వ్యాపారం చేస్తున్నాను. వరి పొలాల రైతులకు పట్టలు బాడుగకు ఇచ్చి తద్వారా ఆదాయం పొందుతూ సంతోషంగా జీవిస్తున్నాను.

– వరలక్ష్మి, ఏటూరు గ్రామం, చేజర్ల మండలం

ఎంతో ప్రయోజనం జరిగింది



సీఎం జగనన్న అందిస్తున్న వైఎస్సార్ ఆసరా నగదుతో మాకు ఎంతో ప్రయోజనం జరిగింది. నాలుగు విడతల్లో ఆసరా నగదు అందడంతో పాటు పొదుపు ద్వారా బ్యాంక్ నుంచి రూ.70 వేలు రుణం తీసుకుని మా ఊర్లో కిరాణా దుకాణం నడుపుకొంటూ ఆనందంగా జీవిస్తున్నా. నా బిడ్డకు అమ్మఒడి వస్తోంది. మా అత్తకు వృద్ధాప్య పింఛన్ ఇస్తున్నారు.

– షేక్ షంషాద్, వావిలేరు, చేజర్ల మండలం

స్వశక్తితో జీవిస్తున్నాం



సీఎం జగనన్న అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ తదితర సంక్షేమ పథకాలతో మహిళలు స్వశక్తితో జీవిస్తున్నారు. నేను వైఎస్సార్ ఆసరా, చేయూత పథకాల ద్వారా అందిన డబ్బులు వెచ్చించి చీరల వ్యాపారం చేస్తూ జీవిస్తున్నాను. వైఎస్సార్ ఆసరా ద్వారా రూ.61,200 నా బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయి. అప్పులు చేయకుండా వ్యాపారం చేసుకుంటూ సంతోషంగా ఉన్నా.

– పఠాన్ సైదా అఫ్రిన్, శంషాద్ గ్రూపు, కావలి

రోడ్డు భద్రత చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

- కలెక్టర్ ఎం.హరినారాయణన్

నెల్లూరు(దర్గామిట్ట): రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవసరమైన రోడ్డు భద్రత చర్యలు సకాలంలో చేపట్టాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను డీటీసీ చందర్ వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లను క్షుణ్ణంగా పరిశీలించి సిగ్నల్స్ ఏర్పాటు, హైమాస్ట్ లైట్లను అమర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నందున ప్రమాదాలు జరగకుండా సైన్‌బోర్డులు, డేంజర్ గుర్తులు, డైవర్షన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డ్ అవర్‌లో బాధితుడికి సహాయ సహకారాలు అందించి కాపాడిన వారికి ప్రోత్సాహకంగా గుడ్ సమారిటన్ అవార్డు కింద రూ.5 వేల నగదు బహుమతి, సర్టిఫికెట్లు అందజేయాలని, దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. రిపబ్లిక్ డే రోజున ఇద్దరికీ ఈ అవార్డు అందించేలా చర్యలు చేపట్టాలని డీటీసీ చందర్‌ను ఆదేశించారు. రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తప్పకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

పశువులు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకోండి : ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి మాట్లాడుతూ పొదలకూరు–రాపూరు, పొదలకూరు–నెల్లూరు, మర్రిపాడు – ఆత్మకూరు రహదారులపై సమీప గ్రామాల ప్రజలు తమ పశువులను వదులుతున్నారని, దీంతో వాహనదారులకు రాత్రి సమయాల్లో రోడ్డుపై వెళుతున్న పశువులు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. రేడియం పెయింట్ పశువులకు పూస్తే రాత్రి సమయాల్లో జరిగే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రోడ్డుపైకి పశువులను వదులుతున్న యజమానులపై కూడా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. సమావేశంలో డీటీసీ చందర్, నేషనల్ హైవేస్ పీడీ దేవేష్ పగోయల్, ట్రాఫిక్ డీఎస్పీ సుబహాన్, ఎన్‌హెచ్ ఆర్‌అండ్‌బీ డీఈఈ అనిల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓ సుధాకర్‌రెడ్డి, డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలి, డీఈఓ గంగాభవాని, డిప్యూటీ సిటీ ప్లానింగ్ అధికారి దేవీకుమారి, మున్సిపల్ ఎస్ఈ సంపత్‌కుమార్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ గంగాధర్, ప్రజా రవాణా అధికారి శేషయ్య, ఎంవీఐలు మురళీమోహన్, బాల మురళీకృష్ణ, రాంబాబు, వైవీ పూర్ణచంద్రరావు, స్వప్నీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోండి

- ఏపీఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్ఈ విజయన్



మాట్లాడుతున్న ఎస్ఈ విజయన్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వేసవి సమీపిస్తుండడంతో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అధికారులు ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్ఈ విజయన్ ఆ శాఖ అధికారులకు సూచించారు. నగరంలోని విద్యుత్ భవన్‌లో ఉన్న నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చాంబర్‌లో బుధవారం నెల్లూరు టౌన్ విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలోనూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. అవాంతరాలు ఎదురైన సమయంలో ఉజ్రామిత్రా యాప్‌లో పొందుపరచి వినియోగదారులకు అంతరాయాన్ని తెలియజేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్సీ) 2024–25 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన విద్యుత్ వార్షిక ఆదాయ, అవసరాల నివేదికపై ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు విశాఖపట్నం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు ఠాగూర్‌రామసింగ్, వెంకటరామిరెడ్డి పాల్గొంటారని తెలిపారు. విద్యుత్ సంస్థకు రావాల్సిన అన్ని బకాయిలను వసూలు చేసే బాధ్యత సంస్థ ఉద్యోగులపై ఉందన్నారు. వినియోగదారులు విద్యుత్‌కు సంబంధించిన సమస్యలపై 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు, కరెంట్ బిల్లు వెనుక వైపు ఉండే సంబంధిత ఏఈ నంబర్‌కు గానీ ఫోన్ చేసి సమస్యను వివరించవచ్చని తెలిపారు. సమావేశంలో నెల్లూరు టౌన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సోమశేఖర్‌రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు శ్రీధర్, కిరణ్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీలత, అసిస్టెంట్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

అధునాతనంగా కమాండ్ కంట్రోల్ భవనం

- నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో రూ.8.50 కోట్లతో నిర్మాణం
- నేడు మంత్రి కాకాణి చేతులమీదుగా ప్రారంభం



నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో నిర్మించిన కమాండ్ కంట్రోల్ భవనం

నెల్లూరు(బారకాసు): నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో నీటి సరఫరా, డ్రైనేజీ, చెత్త సేకరణ, వీధిదీపాల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందుకోసం ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ భవనాన్ని నిర్మించారు. దీని ద్వారా సమస్యలను గుర్తించి వెంటనే తగిన చర్యలు తీసుకోనున్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో రూ.8.50 కోట్లతో కమాండ్ కంట్రోల్ భవనాన్ని అధునాతనంగా నిర్మించారు. ఈ భవనంలో సుమారు 54 కంప్యూటర్లు ఏర్పాటు చేశారు. వీటికి అనుసంధానంగా హాల్లో ఒక పెద్ద స్క్రీన్ అమర్చారు. డివిజన్లలో నెలకొన్న సమస్యలను గుర్తించిన సంబంధిత సిబ్బంది వెంటనే సెల్‌ఫోన్ ద్వారా వీడియోలు, ఫొటోలు తీసి కమాండ్ కంట్రోల్‌కు పంపుతారు. ఈ ప్రక్రియ 24/7 జరుగుతూనే ఉంటుంది. సమస్యలను ఆపరేటర్లు సంబంధిత అధికారులకు తెలియజేయడం ద్వారా తక్షణ చర్యలు తీసుకుంటారు. నగరంలోని 54 డివిజన్లలో ఎక్కడైనా డ్రైనేజీ లీక్, నీటి సరఫరా ప్రధాన పైప్ పగిలిపోయి నీరు వృథా కావడం, చెత్త సేకరణ ప్రక్రియలో ఇబ్బందులు, వీధి దీపాలు వెలగకపోవడం తదితర సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరిస్తారు. ఈ భవనాన్ని గురువారం సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించనున్నారు.

కావలి రూరల్ సీఐగా నాగభూషణం

నెల్లూరు(క్రైమ్): గుంటూరు రేంజ్‌లో ముగ్గురు సీఐలను బదిలీ చేస్తూ రేంజ్ ఐజీ జీ.పాలరాజు బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. రేంజ్ వీఆర్‌లో ఉన్న బి.నాగభూషణంను కావలి రూరల్ సర్కిల్ సీఐగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న కాటూరి శ్రీనివాసరావును కావలి రూరల్ (యు) పోలీసుస్టేషన్‌కు బదిలీ చేశారు. బదిలీ అయిన వారు వెంటనే తమకు కేటాయించిన ప్రాంతాల్లో విధుల్లో చేరాలని సూచించారు.

శరవేగంగా రూరల్ నియోజకవర్గ అభివృద్ధి

- నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ ఆదాల, మేయర్ స్రవంతి, విజయకుమార్‌రెడ్డి

నెల్లూరు రూరల్: రూరల్ నియోజకవర్గాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తున్నట్లు నెల్లూరు ఎంపీ, వైఎస్సార్‌సీపీ రూరల్ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. 12వ డివిజన్‌లోని వావిలేటిపాడు ఎస్టీ కాలనీలో బుధవారం ఆయన మేయర్ స్రవంతి ఆధ్వర్యంలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భవిష్యత్‌లో రూరల్లో అనేక అభివృద్ధి పనులు చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు. తనపై ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. 12వ డివిజన్‌లో ఇప్పటి వరకు రూ.5 కోట్లతో పనులు పూర్తి చేశామన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలకు పెన్షన్లు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని వర్గాల వారు వైఎస్సార్‌సీపీని ఆదరించాలన్నారు. పొరపాటున చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే ప్రజలకు కష్టాలు తప్పవన్నారు. జగన్ సీఎం అయితేనే పథకాలు కొనసాగుతాయని చెప్పారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, రూరల్ ఎంపీపీ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ కోటేశ్వరరెడ్డి, ఏసునాయుడు, నాయకులు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు వరం 'వైఎస్సార్ ఆసరా'


జ్యోతి ప్రజ్వలన చేసి ఆసరా సంబరాలను ప్రారంభిస్తున్న ఎంపీ మస్తాన్‌రావు, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు
- కావలిలో సంబరాల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే రామిరెడ్డి

కావలి: 'వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టింది. అందులో వైఎస్సార్ ఆసరా ఒకటి. ఈ పథకం మహిళలకు వరం' అని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు అన్నారు. బుధవారం కావలి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్ ఆసరా సంబరాలు జరిగాయి. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీద మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని దేశ వ్యాప్తంగా కీర్తిస్తున్నారన్నారు. అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రిని వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. జగన్‌మోహన్‌రెడ్డిలా నిత్యం పేద ప్రజలు గురించి ఆలోచించే నాయకుడు ఎవరూ లేరన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పొదుపు మహిళలను అప్పులపాలు చేసి నిండా ముంచేసిందని విమర్శించారు.

నమ్మకమైన సోదరుడు సీఎం జగనన్న

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలను మాయ మాటలతో మోసం చేసి ఓట్లు కొల్లగొట్టేందుకు ప్రతిపక్ష నాయకులు గద్దల్లా వాలిపోతున్నారని, కానీ మహిళలకు నమ్మకమైన సోదరుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన సభలో మాట్లాడుతూ జగనన్న పాలనలో నియోజకవర్గంలో ఆసరా పథకం కింద 43,211 మంది మహిళలకు లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. టీడీపీ ఉన్నప్పుడు ఏ పథకం కావాలన్నా మీరు ఏ పార్టీ అని అడిగేవారన్నారు. జగనన్న ప్రభుత్వంలో కులమతాలు, రాజకీయ పార్టీలు చూడకుండా, అందరికీ తావు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్, కమిషనర్ శ్రావణ్ కుమార్, మెప్మా పీడీ రవీందర్, కావలి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సిటీ మిషన్ మేనేజర్ జె.భారతి, వైఎస్సార్ క్రాంతి పథం అసిస్టెంట్ మేనేజర్ టి.కాంతారావు, డీఆర్‌డీఏ ఏరియా కో–ఆర్డినేటర్ మధుసూదన్, వైఎస్సార్ ఆసరా ఇన్‌చార్జి బి.రవికుమార్, ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్):	115
లేయర్ (లైవ్):	85
బ్రాయిలర్ చికెన్:	210
బ్రాయిలర్ స్కిన్‌లెస్:	230
లేయర్ చికెన్:	145

ప్రతిపక్షాలను ప్రజలు నమ్మడం లేదు

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి


మహిళలకు నమూనా చెక్కు అందజేస్తున్న విక్రమ్‌రెడ్డి

చేజర్ల: 'జగనన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే రాష్ట్రం శ్రీలంక అవుతుందని ప్రతిపక్షాలు అన్నాయి. నేడు అధికారం కోసం ఆ పార్టీలు అనేక అబద్ధపు హామీలిస్తున్నాయి. దీంతో వారిని ప్రజలు నమ్మడం లేదు' అని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చేజర్లలో వైఎస్సార్ ఆసరా సంబరాలు జరిగాయి. లబ్ధిదారులకు ఎమ్మెల్యే నమూనా చెక్కు అందజేశారు. వారితో కలిసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని మహిళలు ఈ పథకం వల్ల లబ్ధి పొందారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకున్నారన్నారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో పేదలకు పక్కాగా పథకాలు అందుతున్నట్లు చెప్పారు. ప్రజలంతా మళ్లీ జగనన్నకు ఆశీస్సులు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, సొసైటీ అధ్యక్షుడు బి.వీరరాఘవరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పి.బాలగంగాధర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాయకులు బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పి.రామమనోహర్‌రెడ్డి, కొమ్మి సిద్ధులనాయుడు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, 54-20-18/3F/U6, 3వ అంతస్తు, కోఫీస్ మేడపీఠం, సూర్యప్రకాష్ స్క్వేర్, గడవాసర్ నగర్ రోడ్డు, విజయవాడ–520008, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 0866-2546922

(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[illegible]

తేది : 23-01-2024 సం/– అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విజయవాడ

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్

(Sponsored by Canara Bank)
ప్రాంతీయ కార్యాలయం : పి.బి.నెం.65, కడప-516001 (ఆం.ప్ర)
COMMITTED TO RURAL DEVELOPEMENT
రీజనల్ కార్యాలయం : నెల్లూరు-524001 (ఆం.ప్ర)

స్థిరాస్తుల విక్రయమునకు నోటీసు

APPENDEX-IV-A [See Proviso to Rule 8(6)]

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, 8(6)లో చదువబడే స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ హామీ కల్పించిన దిగువ తెలిపిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/భౌతికంగా (ఏది వర్తిస్తే అది) స్వాధీనం చేసికొనబడియున్నది. దానిని 1) పఠాన్ రియాజ్, తండ్రి : రహ్మతుల్లా, 2) పఠాన్ ఇమ్రాన్ ఖాన్, తండ్రి : పఠాన్ రియాజ్, 3) పఠాన్ హాబిదా బీ, భర్త : పఠాన్ రియాజ్ ఋణగ్రహీత (లు) సెక్యూర్డ్ క్రెడిటార్‌కు **తేది.23.01.2024** నాటికి బకాయి పడిన **రూ.34,69,170/- (అక్షరాలా ముప్పై నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల నూట డెబ్బై రూపాయలు మాత్రమే)** వసూలు చేసుకొనుటకు "ఎక్కడ ఉన్నది అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏముంటే అదే" ప్రాతిపదికన **తేది.09.02.2024** న విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యముగా ఋణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రిజర్వు ధర : రూ.15,54,000/-(అక్షరాలా పదిహేను లక్షల యాభై నాలుగు వేల రూపాయలు మాత్రమే) మరియు ధరావత్తు : రూ.2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరణ :

నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్-ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం, పల్లూరు పోస్టు, తాళ్ళపూడి గ్రామ పంచాయితీ, కప్పలదొరువు గ్రామం వద్ద పట్టా నెం.372, సర్వే నెం.186-7 లో తనఖా ఉంచబడిన 50 అంకణములు లేదా 400 చ॥గజాల విస్తీర్ణం గల స్థలం మరియు దానియందు డోర్ నెం.3-125 తో 575 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో అప్పటికే నిర్మించబడిన భవనం గల యావత్తు ఆస్తినకు **హద్దులు : ఉత్తరం :** సి-షెడ్యూలు ఆస్తి, **దక్షిణం :** ఎ-షెడ్యూలు ఆస్తి, **తూర్పు :** 12 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, **పడమర :** పల్లూరు రామకృష్ణయ్య గారి భూమి. **కొలతలు : తూర్పు: 15.68 M, పడమర : 15.68 M, ఉత్తరం: 21.33 M, దక్షిణం : 21.33 M.**

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్: www.indianbankseauction.com, www.apgb.in లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.మొబైల్ నెం.9490158030

తేది : 23-01-2024 సం/–అధీకృత అధికారి
ప్రదేశం : నెల్లూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL

(MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/746/2019 02-05-2023

Union Bank of India, Nellore Branch, Nellore
Versus
M/s Sudha Paper Products & Others

To,
(CD 1) **M/s. Sudha Paper Products, Rep by its Proprietrix Smt. Bheemireddy Subhashini,** Plot No.44, Golden Green Town, Anikepalli Village, Nellore-524320.
(CD 2) **Smt. Bheemireddy Subhashini, Proprietrix,** D.No.2-238, Nazeer Thota, NawabPeta, Nellore-524002.
(CD 3) **Sri Bode Ramanaiah, S/o. Subbaiah,** D.No.2-2-40, Bangala Thota, NawabPeta, Nellore-524002.
(CD 4) **Smt. Yallala Rama, W/o. Venkateswara Reddy,** D.No.1/1271, Bangala Thota, NawabPeta, Nellore-524002.
(CD 5) **Sri Yalla Venkateswara Reddy, S/o. Venkata Reddy,** D.No.1/1271, Bangala Thota, NawabPeta, Nellore-524002.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam OA/170/2017** an amount of **Rs.29,35,819.50 Ps** due under accounts viz for Term Loan is **Rs.19,19,955/- with interest @ 11.50% p.a.** with monthly rests, for Cash credit account is **Rs.7,20,637.50 ps with interest @ 11.50% p.a** with monthly rests and debt balance (Current Account) of **Rs.2,95,227/- with interest @ 16.25% p.a.** with monthly rests from **07/02/2017** till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited)

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **06/06/2023 at 10:30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to Pay :

(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date 02/05/2023

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు నాలుగు నెలల కాల వ్యవధిలో కంప్యూటర్ హార్డ్‌వేర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, కోర్సులలో ఉచిత శిక్షణ, భోజన వసతి సదుపాయం, కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడిన సర్టిఫికెట్, అర్హతను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించబడును. Nihar Skill Education, Kadapa. Ph: 9063082227, 9966448807 [C-1249531]

DIRECT FINAL YEAR

■ **Last Chance:** 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629 [T-4858]

HOME TUTIONS

■ **1to X ఇంటర్, EAMCET, JEE Mains IIT** & NEET లకు మీ ఇంటివద్దే/మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IIT & NEET అకాడమీ. 99635 18004 [NA-23077]

ONE SITTING

■ **One Sitting,** 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc, MBA, BBA, BCA, B.Tech, Diploma, Agriculture, Pharmacy, Nursing (for dropouts / backlogs) from UGC recognised universities. Exams in February / March. Cont : 73383 76874 [R-306]

REAL ESTATE

BUILDING CONSTRUCTION

■ నెల్లూరుటౌన్, మైపాడు రోడ్డు, ప్రశాంతి నగర్‌లో బ్యాంక్‌లకు, కమర్షియల్ అవసరాలకు అనువైన 70 అంకణాల గల ప్లాట్లో మీకు నచ్చిన విధంగా బిల్డింగ్ కట్టించి ఇవ్వబడును. 97041 99826, 94419 55522. [NA-10431]

FLAT FOR SALE

■ గోకుల్ ఇన్‌ఫ్రా వారి రత్నం రెసిడెన్సీ, 2&3 BHK ఫ్లాట్స్ ఫర్ సేల్, రెడీ టు మూవ్ ఫ్లాట్స్,AC నగర్, Opp to BCKC కళ్యాణమండపం, నెల్లూరు-2. సెల్ : 7780357587, 7799347777. [NA-10432]

HOUSE FOR SALE

■ శ్రీ బాలాజీ మోడరన్ సిటీ, కొత్త కాలువ, కొత్త రోడ్డు నెల్లూరు 20.65 అం॥ల స్థలంలో 18.75 అం॥ కట్టుబడి 2 బెడ్‌రూమ్ కార్ పార్కింగ్ (అంతా టేక్ వుడ్‌తో చేసినడోర్స్)అమ్మబడును.81791 24393. [NA-11625]

PLOT FOR SALE

■ అపార్టుమెంట్స్ కట్టుకొనుటకు అనుకూలమైన 110 అం॥ స్థలం మైపాడుగేట్ సెంటర్‌కి దగ్గర అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి: 8309304379. [NA-23083]

■ నెల్లూరు ముత్తుకూరు రోడ్డుకి అతి దగ్గరగా నుడా అప్రూవ్డ్ కల్గిన ఓపెన్ ప్లాట్స్ తక్కువ ధరకే, ప్లాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్రదించండి: 94400 46140, 91214 59131. [NA-23085]

■ మాదగ్గరకొన్నప్లాట్లు కేవలం 4సం॥లలో డబుల్ రేటుకు అమ్మించబడును. నారాయణరెడ్డిపేటలో NUDA ప్లాట్ అం॥ 1.20వేలు, ధనలక్ష్మీపురంలో DTCPప్లాట్ అం॥ 95వేలు, నరుకూరులో DTCP ప్లాట్ అం॥ 70వేలు, నరసింహకొండలో ప్లాట్ అం॥40-60వేలు.6281411178, 9121452347. [NA-6203]

TO-LET

■ **3 Bed Room Apartment with car** Parking for Rent in Neelas Tower, 4th Street, Tyagaraja Nagar, Vedayapalem, Nellore. Contact : 7893364705. [N-1238068]

■ **Ground Floor with Office,2 BHK** Flat, Open Kitchen,with woodwork.Siri Homes Building. Hanuman Statue opp.Street, Golagamudi Road, NLR. 81791 24393. [NA-11624]

■ నెల్లూరు,పొగతోటలో హాస్పిటల్స్, డయాగ్నొస్టిక్ సెంటర్స్, ల్యాబ్‌లకు 3000Sft గల 4అంతస్తుల భవనం బాడుగకు ఇవ్వబడును. సెల్: 99894 82419, +974 70229912 (What's app). [NA-10429]

SERVICES

■ **100% Natural Quartz** - స్ఫటికమాల, స్ఫటిక శివలింగం, స్ఫటిక-నంది, గణేష్, లక్ష్మీ శ్రీయంత్రంతో తాబేలు హోల్‌సేల్ & రిటైల్‌గా మా వద్ద లభించును. సంప్ర: J.P.వినోద్ సింగ్, 9999 జెమ్స్, పాలబూత్ సెంటర్, చిన్నబజార్, నెల్లూరు-1. సెల్: 82477 00122. [NA-421]

MARRIAGE SERVICES

■ **Sc,** మాల, రెడ్డి భూమి, **29Y, BDS, Well** Settled Family వధువుకు వరుడు కావలెను. డైరెక్ట్ సంప్రదించండి: 95531 01958. [N-1238078]

■ కులపట్టింపు లేదు/రిటైర్డ్ Govt పెన్షనర్స్/ సింగిల్ వర్కర్స్ /ఎలాంటి భాదర బంధీ, బాధ్యతలులేని, 45 సం॥/ఆపైన, ఆరోగ్యంగల వధువు జీవిత భాగస్వామి కావలెను. ✆ 74161 63403, 94404 04547 [O-192072]

TOURS & TRAVELS

■ చార్‌ధామ్ రైలు యాత్ర 12.6.24 తేది. 16 రోజులు. టికెట్:32000/-. రామేశ్వరం బస్సు యాత్ర. 6.2.24 తేది. 5రోజులు. టికెట్: 8000/-. కె.వాసు, నెల్లూరు. 94913 40504. [NA-23044]

WANTED

■ **Required Experienced GYM Trainer** Male / Female. Salary : 20k-30k / Month. Contact : 9346239239. [NA-10435]

■ **Wanted PRO's. Salary : 20,000+ TA+** Commission. Contact 8499816075, 9966451182. [NA-10434]

■ **Wanted Female Telecallers for** Banking Process. Nellore. Fixed Salary : 10,000 to 12,500. No Targets. Contact Number :91333 13939. [N-1249405]

■ **Wanted Teachers for Maths and** General Science in Primary Sections. Contact Sage EM School, Kakupalli. Cell : 9110572349, 9392431909. [NA-6212]

■ **Wanted Tally Accountant's 3no's** Above. with Computer Knowledge. Exp : 3 to 5 Years. Sri Durga Foods. Nellore. Contact 98859 51299. [NA-5299]

■ **Required Boys & Girls For Mall at Ramchandrapuram, Age Limit 20 to 30, Hindi compulsory. Contact: 9038286118.** [HI-19498]

■ **URGENT REQD - AREA SALES** MANAGERS (50 positions), YAGILE SOFTWARE SOLUTIONS. PH: 8639659091, 8309371252 [HA-8514]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్‌టైమ్ మాన్యువల్ రైటింగ్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీపేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 9177736926 [G-8471]

■ నెల్లూరులోని మా హోటల్ నందు పని చేయుటకు అనుభవం గల డ్రైవర్, Data Entry Operator (Experience in Tally) కావలెను. వివరములకు సంప్రదించండి:85213 45456. [N-1249404]

■ **Hormann Doors for Home and Industry** నందు పని చేయుటకు అనుభవం గల / అనుభవం లేని మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి:9966927628, 9885000842. [N-1249402]

■ నెల్లూరుటౌన్ బి.వి.నగర్‌లో (ఫ్యామిలికి) వంట పని చేయుటకు లేడీవంటమనిషి కావలెను. 40సం॥ల లోపు. ఆకర్షణీయమైన జీతం కలదు. బి.వి.నగర్ పరిసర ప్రాంతాలవారికి ప్రాధాన్యత.7675854689. [N-1238075]

■ ప్రముఖ యూనివర్సిటి ఆఫీసు నందు నెల్లూరులో పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీ : 12K to 15K + ఇన్సెంటివ్స్. సంప్ర: 90100 96000, 90300 50505. [N-1231036]

■ నెల్లూరులో **SVS Supranavi Edu. Services** కి అనుభవం గల లేడీ టెలికాలర్స్ కావలెను. Qlf: Any Degree / B.Tech / MBA. జీతం : 10K. సంప్రదించండి: 8019333933, 9299000033. [NA-10433]

■ వర్క్ ఫ్రమ్ హోమ్ జాబ్స్. ల్యాప్‌టాప్ ఉండాలి. M/F. హిందీ, ఇంగ్లీష్ నాలెడ్జి కలిగిన టెలికాలర్స్ కావలెను. వయస్సుతో నిమిత్తం లేదు. Vasus జాబ్స్, నెల్లూరు. సంప్రదించండి: 7799966708. [NA-10437]

■ సెక్యూరిటీగార్డ్స్ కావలెను. 12గం॥ల డ్యూటీ. జీతం: 12,000/-. 45సం॥ల లోపు వయస్సు ఉండాలి. వివరములకు సంప్రదించండి: 72880 04466, 72880 04477. [NA-11631]

■ లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వేదాయపాళెం, నెల్లూరు. Qlf : B.Com, B.Tech, Any Degree,MS-Office,English Must కావలెను. సంప్రదించండి:7288004466, 7288004477. [NA-11632]

■ విజయ కేర్ హాస్పిటల్, నెల్లూరు నందు పని చేయుటకు నర్సులు(ANM, GNM, Experience, Training), PRO కావలెను. నేరుగా సంప్రదించవలెను. సెల్: 99894 33567. [NA-11633]

■ నెల్లూరు టౌన్ ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు డ్యూటీ డాక్టర్లు-2,సాఫ్ట్‌వేర్ డెవలపర్స్ -2 కావలెను.కామాక్షి కన్సల్టెన్సీ సర్వీసెస్ బాలాజీ నగర్, నెల్లూరు. 93461 64219, 88976 17169. [NA-1748]

■ టెలికాలర్స్ జీతం: 5 to 10వేలు. (P/F) Any కంపెనీలో పని చేసే మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్‌కి అధిక కమీషన్ 20వేలు ఆపైన(హాస్టల్ వారికి మొదటి ప్రాధాన్యత).సెల్:7288810557, 7032263967. [NA-5296]

■ రాజ్ రిఫ్రిజిరేషన్స్, సుబేదారుపేట (బోసు బొమ్మ దగ్గర) నెల్లూరు నందు పని చేయుటకు హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. వివరాలకు సెల్: 98666 72833. [NA-427]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1167505]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా యాడ్స్ పంపిస్తూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 7702518530, 8019341329. [M-1233755]

■ **SUMAN-TV** లో కందుకూరు బ్రాంచ్‌లో పనిచేయుటకు కెమెరామెన్స్-03, ఎడిటర్స్-02, న్యూస్ రీడర్స్ (F)-3, ఫోటోగ్రాఫర్స్-2 మొ॥ కావలెను. జీ॥12,000/--18,000/- సం॥ ✆ 6304922377 [O-192076]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18 K. ఫోన్: 9640258899 / 9640468899. [H-787876]

■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ : 15000 - 40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph: 9014885406 [HA-1135]

■ **Raza Hindustan Nidhi Limited** నందు మార్కెటింగ్ చేయుటకు మండలాల వారీగా బిజినెస్ డెవలప్‌మెంట్ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. సంప్రదించండి :7981046223,9177235560, 9032084979. [N-1238180]

■ క్యాషియర్, కంప్యూటర్ ఆపరేటర్, స్టోర్ కీపర్, స్టాల్ ప్యాకింగ్ చేయువారు, సప్లయర్స్, టిఫిన్ మాస్టర్, క్లీనర్స్ కావలెను. శ్రీ దుర్గా హోటల్, ఆత్మకూరు బస్టాండ్ దగ్గర, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు. సంప్ర: 6281149688, 9543758005. [NA-5298]

■ నెల్లూరు,హరనాథపురం మెయిన్‌రోడ్డులో AMR పెట్రోల్ బంకు నందు నైట్‌షిఫ్ట్‌లో పని చేయుటకు యువకులు మరియు టూ వీలర్ ఇంజిన్ ఆయిల్ మార్చుటకు మెకానిక్ కావలెను. సంప్రదించండి: 89852 64143, 94947 97343. [NA-6211]

■ సూళ్ళూరుపేట ప్రముఖ కాఫీ పరిశ్రమ నందు ప్యాకింగ్ లో పనిచేయుటకు 35సం.లోపు గల ఆడవారు కావలెను. హౌస్ కీపింగ్ లో పని చేయుటకు ఆడ/మగవారు, ఆఫీస్ బాయ్స్ కావలెను. 81427 61777, 92980 11777 [B-1255239]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.